కర్నూలు । నంద్యాల
వార్త
16 ఆగస్టు 2026 ఆదివారం పేజీలు 4

# శ్రీశైలంలో రెపరెపాలాడిన.. మువ్వన్నల జెండా



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు15, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంలో 80వ స్వాతంత్ర్య దినోవత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేవస్థానం పరిపాలనా కార్యాలయభవన ప్రాంగణంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, ఈఓ యం. శ్రీనివాసరావు జాతీయ పతాకావిష్కరణ చేసారు. ముందుగా ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మహాగణపతికి పూజలు చేసారు. తదుపరి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటంకు పూల మాలలు వేసి నివాళాలు అర్పించారు. అనంతరం వ్యక్తులు వేడుకల ప్రత్యేకతను ప్రసంగించారు. తదుపరి 66మంది ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగి పురస్కారాలు అందజేసారు. అదే విధంగా సుండిపెంట కాలనీలో జలవనరులశాఖ, అటవీశాఖ, తహాశీల్దార్ కార్యలయం వద్ద, ఏపిజెన్‌కో, ఐటిడిఏ, కార్యలయాల వద్ద, పాఠశాలలు, బ్యాంకులు, కాలేజిల అయా ప్రాంతాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# ఘనంగా.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి టి.జి. భరత్**
**: సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**
**: జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు సమష్టి కృషి చేయాలి**



**కర్నూలు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమలు, ఆహార శుద్ధి, వాణిజ్య శాఖ మంత్రి టి.జి. భరత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి పరేడ్‌ను వీక్షించి సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సందేశం అందించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు మంత్రి ఘన నివాళులు అర్పించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, ముత్తుకూరు గౌడప్ప, గులాం రసూల్ ఖాన్, బుడ్డా వెంగళరెడ్డి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, సర్దార్ నాగప్ప, వడ్డే ఓబన్న తదితర స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవ, ప్రజాసేవ, జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా ఏటా 15 శాతం వృద్ధి సాధించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు..

2లో











# ఇసుక దోచుకో.. డబ్బు దాచుకో..!

- ప్రభుత్వం రీచ్‌లోనే ప్రభుత్వానికి ద్రోహం
- పేరుకే రీచ్..చేతికి చలాన లేదు
- శని, ఆదివారం కలెక్షన్లు నేరుగా ఎస్ఐకి..?
- ఖజానకు గండి..అధికారులకు మాత్రం కళ్లులేవు

**ప్రజలకు తక్కువ ధరకు ఇసుక ఇవ్వాలన్న మంచి ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లే ఇప్పుడు ప్రభుత్వ ఖజానాకు పెద్ద చిల్లులు. రోజుకు రూ.80వేలు నష్టం. ముఖ్యంగా నందవరం మండలం గంగవరం రీచ్‌లో జరుగుతున్న దోపిడి చూస్తే పాలకులు మారినా పాలన మారలేదా అనిపిస్తోంది. రోజుకు వంద ట్రిప్పులు.. రాబడి సున్నా..!**



**నందవరం, ఆగస్టు 15, ప్రభాతవార్తః** గత ప్రభుత్వంలో ఇసుక మాఫీయా రాజ్యం ఏలింది. దానిని కూకటి వేళ్ళతో పేకిలించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా పారదర్శక రీచ్ విధానం తెచ్చారు. నందవరం మండలంలో నాగలదిన్నె, గంగవరం, చిన్నకొత్తిలిలో రీచ్‌లు ఏర్పాటు చేశారు. కానీ గంగవరం రీచ్‌లో మాత్రం అసలు సిసలైన దందా నడుస్తుంది. స్థానికుల లెక్కల ప్రకారం ఇక్కడి నుండి రోజుకు 20 ట్రాక్టర్లు ఇసుక తరలిస్తున్నాయి. ఒక్కొక్క ట్రాక్టర్ రోజుకు ఐదు ట్రిప్పుల చొప్పున ఎమ్మినగూరు పట్టణానికి వెళ్తుండడంతో మొత్తం 100 టిప్పులు అవుతున్నాయి. అయితే వంద టిప్పుల నుండి ప్రభుత్వానికి ఒక్కరూపాయి కూడ ఆదాయం లేదు. ఒక్కొక్కట్రాక్టర్‌కు రూ.800లు గుత్తేదారు వసూలు చేస్తున్నారు.

• వివరాలు 2లో

## డోన్ లో రెపరెపలాడిన మొవెన్నెల జెండా..!

**: అమరవీరులను స్మరించుకుందాం : ఎమ్మెల్యే కోట్ల**

**డోన్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం డోన్ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుందామని పేర్కొన్నారు వారి త్యాగ ఫలితమే స్వతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నరసింహులు కమిషనర్ నాసి రెడ్డి సురేష్ రెడ్డి అదేవిధంగా మండలంలో ఉన్న ప్రజలు ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు కోర్టు ఆవరణలో జడ్జీలు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు అదేవిధంగా డీఎస్పి కార్యాలయం పెన్షనర్స్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం ఆర్డీవో కార్యాలయం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి కార్యాలయం వద్ద వివిధ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు స్వతంత్రం కోసం ప్రాణాలు త్యాగం చేసినారు వారిని స్మరించుకొని ప్రాణ త్యాగ ఫలితమే బ్రిటిష్ వారి నుండి మన దేశానికి విముక్తి కలిగిందని పేర్కొన్నారు ప్రాణ త్యాగం చేసిన వారి వల్ల నేడు దేశం స్వతంత్ర దినోత్సవం జరుపుకోవడం గౌరవంగా ఉందని పేర్కొన్నారు

## స్వర్ణాంధ్ర 2047విజన్ స్ఫూర్తితో.. దూసుకు పోతున్న ఆంధ్రప్రదేశ్



**నంద్యాల, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి** కూటమి పాలనలో 2047 స్వర్ణాంధ్రా విజన్ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్లుతున్నాడని రాష్ట్ర న్యాయ ముస్లీం మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. 80 స్వాతంత్రదినోత్సవ వేడుకలు నంద్యాలలోని డిగ్రీ కాలేజి మైదానము ఘనంగా నిర్వహించారు. ముందుగా మంత్రి గ్రౌండుకు చేరుకోగనే కలెక్టరు ,యస్‌పిలు పుష్పగుచ్చం అందించి స్వాగతము పలికారు. అనంతరముపోలీసు గౌరవ వందనము స్వీకరించారు. అ వెంటనే జాతీయ జెండాను మంత్రి అవిస్కరించారు. అనంతరము వివిద శాఖలో నిర్వహించిన శకటాలను తిలకించారు. అనంతరము కలెక్టరు అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశములో అయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరము జిల్లా కలెక్టరు, యస్‌పికి విద్యార్థులకు, ప్రజలకు, అదికారులకు పోలీసు సిబ్బందికి మంత్రి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బముగా రాష్ట్రం చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజల మనస్సును గెలిచారని చెప్పారు. ఈ స్వాతంత్రము నాటి విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, మొదలు నేతాజి సుబోస్ చంద్రబోస్ లాంటి వారితో పాటు జాతిపిత గాందీజీ లాంటి వారి శ్రమ పలితమే నేడు మనమందరము స్వేచ్ఛను అనుభవిస్తున్నామని చెప్పారు. నేడు కూటిమి ప్రభుత్వం రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారు చేస్తున్నదని చెప్పారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రా పేరుతో పరిశుభ్రతలో దేశమునే మొదటి స్థానము సాదించామన్నారు వ్యవసాయం ఉద్యానవనము పశుసంపద కింద జిల్లా సాదారణ వర్ష పాతము 721.4 మిల్లీ మీటర్లు కాగా ఇప్పటి వరకు 153.4 కురిసిందన్నారు. 2026 ఖరీఫ్‌సీజనలో 2.20లక్షల హెకార్టుల సాగుకు లోఎల్‌నినో వర్షాబావం కారఫంగా 1.10లక్షల హెక్టారకల విస్తీరణములో కంది మొక్క జొన్న, మినుము, పత్తి సోయాబిన్ తదితర పంటలు సాగు జరిగిందన్నారు. ఇలా 2047 విజన్‌లో మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు శ్రమతో ముందుకు సాగుతుందని చెప్పారు, అనంతరముఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి అవార్డులు అందించారు.



## కూటమి ప్రభుత్వంపై..
# ప్రజల్లో అసంతృప్తి..!

**అక్రమ కేసులకు వైసీపీ పార్టీ భయపడదు : కాటసాని రామభూపాల్ రెడ్డి**

**కర్నూలు అర్బన్ ఆగస్టు 15 ప్రభాతవార్త** వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనలో వెల్లువెత్తిన ప్రజాదరణను చూసి కూటమి ప్రభుత్వం భయపడుతోందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మండిపడ్డారు. తనపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే భయపడేది లేదని, ప్రజల కోసం ఎంతటి న్యాయ పోరాటానికైనా సిద్ధమని కాటసాని రామభూపాల్ రెడ్డి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిను చూసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చారని, అయితే జన సమీకరణ చేశారంటూ తమపై తప్పుడు కేసులు నమోదు చేయడం కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. ఎలాంటి నిరాధార ఆధారాలు లేకుండానే 189(2), 126(2) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారని, ప్రజల నుంచి వస్తున్న ఆదరణను అడ్డుకునేందుకే ప్రభుత్వం పోలీసులను ఉపయోగిస్తోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, అదే సమయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే ప్రజలకు మేలు జరుగుతుందనే నమ్మకం మరింత బలపడటంతో ప్రజలు ఆయనకు నీరాజనం పడుతున్నారని కాటసాని రామభూపాల్ రెడ్డి తెలిపారు. తప్పుడు కేసులకు వైఎస్సార్‌సీపీ భయపడదు. అక్రమ కేసులపై చట్టపరంగా, న్యాయపరంగా పోరాడుతాం. ప్రజల పక్షాన మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని కాటసాని రామభూపాల్ రెడ్డి తెలియజేశారు.



## వైద్యసేవే.. దేశసేవ..

**: అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్,**



**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :** కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడితే దేశానికి సేవ చేసినట్లే అని అందుకే దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని గురజాడ అప్పారావు ఎప్పుడో చెప్పారని మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజ్ చిట్టి నరసమ్మ అన్నారు.. 80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కర్నూల్ మెడికల్ కాలేజీలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎమ్ఇ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు రీజనల్ కంటి ఆసుపత్రి సూపరిండెంట్ డా. సత్యనారాయణ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ డా. సి ఎస్ కే ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ లు డా. శ్రీరాములు, డా. ఇండియా శుభప్రద, సీనియర్ వైద్యులు డాక్టర్ విక్రమ్ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర జలాలతో.. పులకించిన శ్రీగుంటిరంగ స్వామి..!

**: వెంకటాపురంలో వైభవంగా జలాభిషేకం.!**
**: గోవిందా నామస్మరణంతో మార్మోగిన వెంకటాపురం..!**

**ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు15 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో కొలువైన శ్రీగుంటిరంగ స్వామి వారి ఆలయంలో శ్రావణ మాస తొలి శనివారం సందర్భంగా అంకురార్పణ వేడుకలు, జలాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురాతన కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం.. శ్రావణ మాసం మొదటి శనివారం అర్ధరాత్రి సమయంలో వెంకటాపురం కాలనీ నుంచి వందలాది మంది భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ తుంగభద్ర నదికి పాద యాత్రగా బయలుదేరారు. ముగతి, నందవరం, గంగవరం తదితర గ్రామాల మీదుగా సాగిన ఈ పాదయాత్రతో దారులన్నీ భక్తిమయంగా మారాయి. తెల్లవారుజామున నదికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర జలాన్ని సేకరించారు. తిరిగి మధ్యాహ్నం 12:30 గంటలకు స్వగ్రామానికి చేరుకున్న భక్తులు, తాము తెచ్చిన ఆయుధాలకు పుష్పాలంకరణ చేసి శ్రీగుంటిరంగ స్వామి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ ప్రదక్షిణల సమయంలో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు నేలపై పడుకుని మొక్కులు (పోర్లు దండాలు) చెల్లించుకున్నారు. ఈ విధంగా చేయడం వల్ల అనారోగ్య సమస్యలు తొలగిపోయి ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అంతేకాకుండా, కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లేలా ప్రతి ఇంటి నుంచి భక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణల అనంతరం ఆయుధాలను దేవాలయంలో ఉంచి భక్తులు విశ్రాంతి తీసుకున్నారు. ఈ ఆధ్యాత్మిక వేడుకను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా మహిళలు, ప్రజలు భారీగా తరలిరావడంతో వెంకటాపురం కాలనీ కిక్కిరిసిపోయింది. మొక్కుబడిదారులు భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం సమయంలో నది నుంచి తెచ్చిన పవిత్ర జలంతో గ్రామ దేవతలకు కూడా జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భజన బృందాల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసం నాల్గవ శనివారం రోజున శ్రీగుంటి రంగస్వామి రథోత్సవ కార్యక్రమం గ్రామ పెద్దల సమక్షంలో మరింత వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.





## దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుబావులే స్ఫూర్తి

**నంద్యాల, క్రైమ్ ఆగస్టు 15,ప్రభాతవార్త**



స్వాతంత్రము కోసం ఎందరో మహానుబావులే మనందరికి స్ఫూర్తిదాయకమని జిల్లా యస్‌పిసునీల్‌షేరాన్ అన్నారు 80వ స్వాతంత్రము వేడుకల సందర్భముగా స్థానిక యస్‌పి బంగ్లా వద్ద యస్‌పి సునల్ షేరాన్ మువ్వన్నెల జెండాను అవిస్కరించారు అనంతరము అయన మాట్లాడుతూ నేడు మనందరము స్వేచ్ఛగా తిరుగుతూ గాలి పల్చుకుంటున్నామంటే ఎందరో మహానుబావుల త్యాగ పలమే వారే మనకు స్ఫూర్తిదాయకమని చెప్పారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**
**: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు అజరామరం: కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అవుకు మండలం గుండ్లసింగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, గుండ్లసింగవరం మాజీ సర్పంచ్ కాటసాని రమాకాంత్‌రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి, దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన గుండ్లసింగవరం గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఎంతో గర్వంగా ఉందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు అజరామరమని అన్నారు. అమరవీరుల త్యాగ ఫలితంగానే నేడు మనమంతా స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. వారి త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, వారి త్యాగ ఫలాలను వృథా కానివ్వకుండా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



02 page 16_02 page 16.qxd 15-08-2026 PM 11:43 Page 1



# బనగానపల్లెలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**: సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు**

**బనగానపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త:**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం జాతీయ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మానసవీణ, ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మానసవీణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించగా, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, స్థానిక నాయకులు, విద్యార్థులు గౌరవంతో నిలబడి జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మానసవీణ, ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల మహోన్నత త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, నిర్వహించిన సాంస్కృతిక, దేశభక్తి ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాల్గొన్న వారంతా దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధి చెందిన, స్వచ్ఛమైన, సమగ్ర, శక్తివంతమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సురేంద్రనాథ్ యాదవ్, సూపరింటెంట్ అమీద్, సీడీపీవో నాగసుం కమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటరమణ, వెలుగు ఏపీవో హాజరత్, హౌసింగ్ ఏఈ బాలచంద్రుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసిన గోళ్ల రాజేష్

**నంద్యాల, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి**



నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఉన్న మహాత్మగాందిజీ విగ్రమానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త గోళ్ల రాజేష్ పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. 80వ స్వాతంత్ర దినోత్సవము పురస్కరించుకుని శుక్రవారము ఉదయం గోళ్ల రాజేష్ నంద్యాల ఒకటవ పట్టణంలోని ఉన్న గాందీజీ విగ్రహు వద్దకు చేరుకుని పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. నేడు ఇలా ఘనంగా జరుపుకుంటున్న పండుగకు కారకుడైన మహాత్ముని ఎవరు పట్టించుకోక పోవడము గోళ్ల రాజేష్ వెళ్లి నివాళ్లు అర్పించడము పట్టణంలో పెద్ద చర్చినీయాంశముగా మారిందిస్వాతంత్ర వేడుకలంటే స్టేజిలు ఏర్పాటు చేసి గౌరవ వందనలుస్వీకరించడము కంటే దానికి తెచ్చి పెట్టిన వ్యక్తి కనీసము పూల దండ వేద్దామనే అలోచన ఎవరికి లేక పోవడము ఈ గోళ్ల రాజేస్ విగ్రహంనకు దండతో అయనకు గురించి పట్టణంలో శబాస్ గోళ్ల అనే చర్చ మొదలు అయింది.

# ఇసుక దోచుకో.. డబ్బు దాచుకో..!

(మొదటి పేజీ తరువాయి ) :

అయితే రోజుకు రూ.80 వేలు, నెలకు రూ.24 లక్షలు, ఏడాదికి లక్షలరూపాయల మాటే ఇదంత ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన సొమ్ము నేరుగా కొందరు జేబుల్లోకి చేరుతుంది. రెండు రోజులు ఎస్ఐకి, ఐదురోజులు మాకు ఇది కేవలం గుత్తేదారు ఒక్కడి అవినీతి కాదు దీని వెనుక పెద్ద వ్యవస్థాగత కుమ్మక్కు ఉందని గుత్తేదారు వేణు స్వయంగా చెప్పిన మాటలే తెలియజేస్తున్నాయి. విషయం తెలుసుకునేందుకు విలేఖరి అడగ్గా ఆయన నిర్భయంగా సోమవారం నుంచి శుక్రవారం చలానాలు ఇస్తాం శని, ఆదివారాల్లో వచ్చే కలెక్షన్లు స్థానిక ఎస్ఐకి ఇవ్వాలని సమాధానం ఇచ్చారు. అంటే వారంలో రెండురోజులు పోలీస్‌శాఖకు, మిగతా ఐదురోజులు గుత్తేదారుకు మధ్యలో ప్రభుత్వం, ప్రజలు ఏవరు లేరా అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ఏవరైనా అడ్డుకుంటే పై నుంచి మాట్లాడిస్తాం. అంటూ ట్రాక్టర్ డ్రైవర్లను బెదిరించి పంపిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తోంది. ఇంత పెద్ద ఎత్తున దోపిడి జరుగుతున్నా రెవిన్యూ, మైనింగ్ పోలీస్ అధికారులు మాత్రం వారానికి ఒకసారి కూడ రీచ్‌వైపు తొంగిచూడడం లేదు. అంతా సెటిల్‌మెంట్ ఉంది. మీరు పట్టించుకోవద్దు అన్నట్లుగా వారి వ్యవహారం ఉందని స్థానికులు మండిపడుతున్నారు. పేదల ఇళ్ళ నిర్మాణానికి ఇసుక అందుబాటులో ఉండాలని తెచ్చిన విధానం ఇప్పుడు బడా దందాకు వేదికగా మారింది. ఓట్లు వేసి ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే మా సొమ్ము ఇలా దోచుకుంటారా? సంక్షేమ పథకాలకు నిధులు లేవని చెబుతారు కానీ ఇలా రోజుకు లక్షల రూపాయలు దోచేస్తుంటే ప్రజలకు మేలు ఎలా జరుగుతుంది అని గ్రామస్థులు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి గంగవరం రీచ్‌లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రీచ్ ఎదుట ధర్నాలు, అందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. అక్రమాలను అరికట్టేందుకు వచ్చిన రీచ్ వ్యవస్థను అక్రమార్కులు తమ స్వార్థానికి వాడుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరుస్తుందా అనేది చూడాలి.

# ఘనంగా.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి ) :

చేపడుతోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లా స్థూల దేశీయ ఉత్పత్తి రూ.63,206 కోట్లు, తలసరి ఆదాయం రూ.2,31,534గా లక్ష్యాలను నిర్దేశించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా జిల్లాలో ప్రతి నెల దాదాపు 2.34 లక్షల మందికి రూ.103 కోట్లకు పైగా అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీపం-2 పథకం కింద ఐదు విడతల్లో 4.88 లక్షల మందికి రూ.153.45 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. తల్లికి వందనం పథకం కింద 4,35,499 మంది విద్యార్థులు, 2,81,149 మంది అర్హులైన తల్లుల ఖాతాల్లో రూ.566 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. మెగా డీఎస్సీ ద్వారా జిల్లాలో 2,678 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. రైతులకు అండగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2,72,757 మంది రైతులకు రూ.365.44 కోట్లు అందించినట్లు మంత్రి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కింద ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 43.54 లక్షల పనిదినాలు కల్పించి రూ.109 కోట్ల వేతనాలు చెల్లించినట్లు తెలిపారు. మహిళలను మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు, రుణ సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, పారిశ్రామికవేత్తలు, మీడియా కలిసి పనిచేయాలని మంత్రి కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ కర్నూలును రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామి జిల్లాగా నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ,ఎస్సీ విద్యార్థులకు ఉపకారవేతనాలు

**వెలుగోడు, అగష్టు15, ప్రభాతవార్త :**



వెలుగోడు కెనరా బ్రాంచ్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం మండలంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో 6వతరగతి నుండి 10వతరగతి వరకు చదువుచున్న ఎస్టీ,ఎస్సీ మెరిట్ విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వడం జరగుతుందని ఈ సంవత్సరం వెలుగోడు మోడల్ పాఠశాల ఎంపిక చేసినట్లు బ్యాంక్ మేనేజర్ పరుశురాముడు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అయన పాఠశాలను సందర్శించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్య కోసం ఎన్నో సంస్కరణలను తీసుకొని రావడం జరిగిందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడి విద్యనుఅభ్యసించాలన్నారు. చదవుపట్ల విద్యార్థి ఇష్టంగా చదివినప్పుడు ఎంతటి లక్ష్యానైన అవలీలగా అధిరోహిస్తారన్నారు. సమాజం అనుగుణంగా లక్ష్యాలను నిర్ణయించకోవాలన్నారు. అందులో భాగంగా తమ బ్యాంక్ ద్వారా తోడ్పాటు అందించేలాని ఈ కార్యక్రమం సంస్థ కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రిన్సిపాల్ నళిని, బ్యాంక్ సిబ్బంది మహ్మమద్ హుసేన్, అచారి, రమేష్, రాజు, ఇనాయతుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోతుకూరులో ఉపాధి కూలీ అధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**వెలుగోడు, అగష్టు15, ప్రభాతవార్త :**



వెలుగోడు మండలంలోని మోతుకూరు గ్రామంలో వీబీజీరామ్‌జీ ఉపాధి కూలీ తమ పనులు చేస్తున్న చెరువు వద్ద 80వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు యన్నం సుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో భారీ జాతీయజెండా ప్రదర్శన తమ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం అయన జాతీయజెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యన్నం సుధాకర్‌రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు రామానాయుడు, నియోజకవర్గ తెదేపా యువనాయకులు ముడిమేల సుధాకర్‌రెడ్డి, పరమేష్, నీటి సంఘం అధ్యక్షులు పెద్దరాజులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వీబీజీరామ్‌జీ పథకాన్ని మార్పు చేసి ఉపాధి కూలీ వంద రోజుల పనిదినాలను 125 రోజులకు పెంచడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్రం కోస ం ఎందరో మహానీయులు తమ ప్రాణ త్యాగంతో నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. వారు ఇచ్చిన స్వాతంత్ర్యంతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి చేస్తే తద్వారా దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కొక్కరు తమ జీవన ప్రామాణాలను పెంచుకోవాలన్నారు. అలాగే తమ పిల్లలను ఉన్నతమైన చదువులను చదివించుకోవాలని వారు సూచించారు. గ్రామంలో తమవంతుగా సహాయ సహకారులు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోకారివలి, వేణుగోపాల స్వామి దేవస్థాన చైర్మన్ అచ్యుత్ రెడ్డి, మస్తాన్‌రెడ్డి, అంజనేయులు, ఉపాధి కూలీలు పాల్గోన్నారు.

# సి. బెళగల్ మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సి. బెళగల్, ఆగస్టు 15 ప్రభాత వార్త:**



సి. బెళగల్ మండల కేంద్రంతో పాటు పోలకల్ కొండాపురం కంపాడు సంఘాల తిమ్మన్ దొడ్డి ముడుమల కొత్తకోట పోలుదొడ్డి బురాన్ దొడ్డి.బ్రాహ్మణ దొడ్డి గొల్లలదొడ్డి యన్నగడ్ల మారందొడ్డి పలుకు దొడ్డి గ్నుడ్రెవుల కొత్తకోట గ్రామములలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, సహకార సొసైటీలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ రాణెమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సీఐ తబ్రేజ్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. పోలకల్ సహకార సొసైటీ వద్ద సీఈఓ లక్ష్మన్న, సింగిల్ విండో అధ్యక్షుడు ధనవంతుడు, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రాంతాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడడంతో సి. బెళగల్ మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.

# కబడ్డీ,కోకో విజేతలకు నగదు, ప్రశంస పత్రాలు

**వెలుగోడు, అగష్టు15, ప్రభాతవార్త :**



వెలుగోడు పూర్వ విద్యార్థుల సంఘం అధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కబడ్డీ, కోకో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం ప్రైజ్‌మనీతో పాటు ప్రశంస పత్రాలను ఓసా సభ్యులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఓసా సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాలను ప్రోత్సహించాలని మండల స్థాయి కబడ్డీ, కోకో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానంలో వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీం దక్కించుకొని రూ.3వేలు, ది ్వతీయ స్థానాన్ని ఏపీ మోడల్ పాఠశాల రూ.2వేలు, తృతీయ స్థానాన్ని వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూ.1,500లను, నాల్గవ స్థానం నిలిచిన జీబీఎం పాఠశాలకు టీంకు రూ.1000లు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే కోకో యందు ఏపీ మోడల్ పాఠశాల ప్రథమ స్థానం నిలిచి రూ.3వేలును, ద్వితీయ స్థానంలో జీబియం పాఠశాల నిలిచి రూ.2వేలును కైవసం చేసుకున్న జట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలిక్, సీనియర్ ఉపాధ్యాయలు మోయినుద్దీన్, షహనాజ్, ఓసా సభ్యులు జయరామిరెడ్డి, సుల్తాన్ మోహిద్దీన్, నసురుల్లాఖాన్, నారాయణ, శ్రీరాముల చేతుల మీదుగా నగదు, ప్రశంసా ప త్రాలను అందజేశారు. మండలంలో క్రీడాపాటీలను ఎక్కడ నిర్వహించిన క్రీడాపై మకు ్కవ ఉండడంతో విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి నింపి క్రీడాల్లో పాల్గొనే విధంగా చేయడమే కాకుండా పోటీల్లో స్వచ్ఛందంగా న్యాయనిర్ణతగా ఉంటూ సేవలు అందిస్తున్న సయ్యద్ అబ్దుల్ వాహిద్‌కు శాలువ కప్పి , ప్రశంసా పత్రంతో సన్మానించారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వెలుగోడు, అగష్టు15, ప్రభాతవార్త :**



వెలుగోడు పట్టణంతో పాటు మండలంలోని అయా గ్రామాలలో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వ్యాపారసంస్థలలో శనివారం స్వాతంత్ర్య దినోవత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులు గౌడ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిపి లాలం రమేష్, గ్రామ పంచాయితీ కార్యాలయం, లిటిల్‌ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు కరెస్పాండెంట్ డా.ఎంఎఫ్ ఇమ్మానీయేల్, వెలుగోడు ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు ధూపం అభిమన్యుడు, విద్యుత్తు శాఖ కారా ్యలయంలో ఏఈ రవీంద్రనాయక్, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీశైల నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, సరస్వతీ శిశుమందిర్ పాఠశాల, గ్రామపంచాయితీ కార్యాలయంలో వెలుగోడు స్పెషల్ అఫీసర్, ఏఓ స్వాతి, బృందావన్ పాఠశాలలో కరెస్పాండెంట్ ఫయాజ్‌అలిఖాన్,వెలుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ ఖాదర్‌బాషా. ఎస్‌డీపీఐ పార్టీ కార్యాలయంవద్ద లింకన్‌రాజు, జాతీయజెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు దేశనాయకుల గురించి విద్యార్థులకు వివరించారు. సర్ప ంచ్ వేల్పుల జయపాల్ మాట్లాడుతూ మనం స్వేచ్ఛ, హక్కులను అనుభవిస్తున్నామంటే వారి త్యాగఫలం అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ విద్యాబుద్ధులు నేర్చుకొని దేశ ప్రఖ్యాతి ప్రపంచ వ్యాప్తం చాటాలన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూమీడియం విద్యార్థులు , లిటిల్ ఏంజెల్స్ పాఠశాల, బృందావన్,శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు,ఉపన్యాసాలు అలరించాయి. అలాగే మాధవరం గ్రామంలో విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ పాఠశాలలో పదవతరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి రూ.5వేలు అందజేశారు.

# బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్న లిటిల్ ఏంజెల్స్ పాఠశాల

**వెలుగోడు, అగష్టు15, ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లా కేంద్రంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పెరేడ్ మైదనంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్ని బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డును లిటిల్ ఏంజెల్స్ పాఠశాల దక్కించు కుందని కరెస్పాండెంట్ డాక్టర్ ఎంఎఫ్ ఇమ్మానీయేల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ వేడుకల్లో తమ పాఠశాల పాల్గొనడానికి జిల్లా విద్యాధికారి జానార్ధన్‌రెడ్డి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వందమంది విద్యార్థులతో పాల్గొన్ని దేశభక్తి చెందిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పిరమిడ్ల ప్రదర్శన 9వతరగతి విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో మూడు పాఠశాలలో బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డుకు ఎంపిక కాక అందులో వెలుగోడు లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కూడ ఉండడంతో వెలుగోడు ప్రజలు విద్యార్థులను పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫారుక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, ఎస్పీ చేతుల మీదు అవార్డు అందుకోవడం ఎంతో అనందంగా ఉందని దీని సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కరెస్పాండెంట్, ఏఓ ప్రశాంత అభినందించారు. ఈ వేడుకల్లో మా పాఠశాలను పాల్గొడానికి ఎంపిక చేసిన డీఈఓ, ఎంఈఓ బ్రహ్మంనాయక్ కృతజ్ఞతలు పాఠశాల యాజమాన్యం తెలిపారు.

# ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**గోనెగండ్ల, ఆగస్టు15, ప్రభాతవార్త :**



చాకలి ఈరమ్మ ఆత్మహత్య కు కారణమైన వారిని పోలీసులు కఠినంగా శిక్షించాలని మాజీ ఎంపీ, వైసీపీ జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త బుట్టారేణుక డిమాండ్ చేశారు. శనివారం బుట్టారేణుక, బుట్టాఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ చాకలి ఈరమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బుట్టారేణుక మాట్లాడుతూ భూవివాదం నేపథ్యంలో మనస్తాపంకు గురై పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. పోలీసులు విచారణ చేసి బాధ్యులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లవేళల ఈ కుటుంబానికి పార్టీ తరుపున వ్యక్తిగతం అండగా ఉం టామని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు కాశిరెడ్డి, బోయదోరబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీర్, శివప్రసాద్, తాయప్ప, చాకలి దుబ్బన్న, కరెన్న, మద్దిలేటి, క రవ లింగన్న, చాంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా

**ఆదోని ఆగస్టు 15 ప్రభాతవార్త :**



ఆదోని పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మరియు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అరుణా దేవి దేవి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నహీం అహమ్మద్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మది నిండా మువ్వన్నెల జెండా..

**- వాడ వాడల రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..**



**కోసిగి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** వాడవాడల 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి..అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీసు స్టేషన్, పంచాయతీ కార్యాలయంలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.. అన్ని చోట్లా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి.. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు.. కోసిగిలోని మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, తదితర వాటిల్లో నిర్వహించిన వేడుకలను ఆయా నాయకులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జాతి యావత్తు ఏకతాటిపై నిలిచి సాగించిన సమర స్ఫూర్తితో, ఇంకా మరి ఎందరో త్యాగధనుల పుణ్యమే నేటి ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు కారణమని, వారు చూపిన బాటలోనే అందరూ నడవాలని, అహింసే ఆయుధంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయులను స్మరించుకుని ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు..ముఖ్యంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదల ముంగిట చేరేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

**పలు కార్యాలయాల్లో:** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లవకుశ ఈరన్నతో కలసి డిప్యూటి ఎంపిడీవో ఈశ్వరయ్య, మురళీమోహన్‌రెడ్డి, బాలికల పాఠశాలలో హెచ్‌ఎం పరిమళదేవి, ఖలీల్‌అహ్మద్‌లు, బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవో బాలయ్య,హెడ్మాస్టర్ శ్రీనివాసులుల ఆధ్వర్యంలో, మేజరు పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏపి మోడల్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ సుందర్‌కుమార్, కస్తూరీభాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ షబానా ఆజ్మీనలు జాతీయ జెండాను ఎగరవేసారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, తదితరలు పాల్గొన్నారు..

# అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామానికి దరఖాస్తుల ఆహ్వానం

**- ఎంఈఓలు నాగభూషణం, రాఘన్న**

**మంత్రాలయం, ఆగస్టు 15, ప్రభాతవార్త;** జిల్లాలో ఖాళీగా ఉన్న అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామానికి అర్హులైన నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంఈఓలు నాగభూషణం, రాఘన్న పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1250 మంది అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇందులో ఎస్జీటీ 707 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్ 543 పోస్టులు ఉన్నాయన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఇందులో ఎంపికైన ఎస్జీటీలకు రూ.10 వేలు గౌరవ వేతనం, స్కూల్ అసిస్టెంట్‌లకు రూ.12,500 గౌరవ వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు ఎంఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని వారు కోరారు.

# నేరస్తులను కనుగొనడములో ఆ హెడ్ కానిస్టేబుల్ దిట్టా

**: జాతీయ పండుగుల వచ్చాయా అ హెడ్ కానిస్టేబుల్‌కు మెడల్స్ రావాల్సిందే**

**నంద్యాల, అగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి :**

కానిస్టేబుల్ నేరస్తులను కనిపెట్టడముతో దిట్టాఅనే చెప్పాలి అందుకే దేశ జాతీయ పండగలు వచ్చాయంటే అవార్డు, ప్రసంవా పత్రాలు, మెడిల్స్‌ను ఏదో ఒకటి అయనకు ఇవాల్సిందే అయవరో కాదు ఇబ్రహాం( మున్నా) శనివారము నంద్యాల డిగ్రీ కాలేజిలో 80వ స్వాతంత్రము దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్కడ నిర్వహించిన వేడుకల్లో అయా శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి అవార్డులు ప్రకటించి అందించారు. అందులో పోలీసు శాఖలో పని చేస్తున్న ఇబ్రహీం అనే కానిస్టేబుల్ నేరము జరిగితే చాలు వాటికి సంబందించిన కూపీ లాగడముతో మొదటి వరుసలో ఉంటాడు. ఈహెడ్ కానిస్టేబుల్ ఎక్కడ పని చేసి అక్కడ ప్రసంశా పత్రాలు అవార్డులు అందు కోవడములో మొదటివ్యకినఅని చెప్పారు. ముఖ్యంగా నేరస్తులను పట్టుకోవడముతో స్వింహ స్వప్నము అని చెప్పారు. ఎన్నో క్రిటికల్ సమస్యలను అలాగే కరుడు గట్టిన నేరస్తులను కూడా పట్టుకోవడముతో ఇతను ప్రదముడిని చెప్పాలి, ప్రస్తుతము సిసియస్‌లో హెడ్ కానిపస్టేబుల్‌గా కొనసాగు ఎందరినో నేరస్తులు పట్టుకుని చట్టానికిఅప్పగించారు. అందుకేఈహెడ్ కానిస్టేబుల్‌ను అవార్డులు, ప్రసంశాపత్రాల వీరుడని పోలీసు శాఖలో అంటున్నారు. శనవారము 80వ స్వాతంత్ర వేడుకల్లో మంత్రి యస్‌పి చేతుల మీదుగా మెడల్ అందుకున్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 15 ప్రభాతవార్త**



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, కృషి ఫలితంగానే మనకు స్వాతంత్రం లభించిందన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ శకటానికి మూడో బహుమతి లభించింది.

# ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చిప్పగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**



మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ జూటూరు హేమలత, తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ మురళీమోహన్, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై సివి నరసింహులు, ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ అఫ్రోజ్ జహాన్, కస్తూరిబా పాఠశాల నందు సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు, మాజీ సర్పంచ్ గోవిందరాజులు, జడ్పీ పాఠశాల నందు విద్యా కమిటీ మాజీ చైర్మన్ కొక్క నాగరాజు జెండాను ఆవిష్కరించారు. చిప్పగిరి కస్తూరిబా పాఠశాలకు రూ. 22 వేలు విలువచేసే మైక్ సెట్ మాజీ సర్పంచ్ గోవిందరాజులు, బడోల్ల వెంకటరాముడు, నగరడోన ప్రాథమిక పాఠశాల నందు 5,200 విలువచేసే మైక్ సెట్ ను లింగారెడ్డి బహుకరించారు. అలాగే ఆలూరు పట్టణము నందు ప్రగతి ప్రైవేట్ పాఠశాల నందు స్కూల్ కరస్పాండెంట్ ప్రకాష్ జండా ఎగరవేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు భారత దేశ చిత్రపటంను పోలిన చిత్ర ప్రదర్శన ఆకట్టుకుంది.

# బెస్ట్ జూనియర్ అసిస్టెంట్ గా మోని క. ప్రశంసించిన రెవిన్యూ సిబ్బంది



**చాగలమర్రి ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని తహసిల్దార్ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మోనిక 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా, బెస్ట్ బిఎల్ఓ గా శనివారం రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ఘనోర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎస్ ఐ ఆర్, ఓటర్ జాబితా సవరణలో ప్రజలకు అందుబాటులో ఉండి ఓర్పుతో సహనంతో సేవలందించారని, అలాగే బెస్ట్ బి ఎల్ వో గా విఆర్ఓ ప్రసాద్ రెడ్డి కూడా అవార్డు అందుకున్నారు. వీరిని తహసిల్దార్ ఫణీంద్రుడు, డిప్యూటీ తహసీల్దారు వెంకటరవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తార్, కార్యాలయ సిబ్బంది, సర్వేయర్లు , గ్రామ రెవెన్యూ అధికారులు, సహాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

## పగిడ్యాల మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్యదినోత్సవేడుకలు

**పగిడ్యాల, ఆగస్టు 15,ప్రభాతవార్త :**
పగిడ్యాల మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శనివారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ సుమిత్రమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జెడ్పీటిసి పుల్యాల దివ్య హాజరయ్యారు. ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, జెడ్పీటిసి పుల్యాల దివ్య డాక్టర్ బిఆర్.అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలువేసిన అనంతరం జాతీయ పతాకం ఎగురవేశారు. మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, పగిడ్యాల సింగిల్ విండో అధ్యక్షులు దామోదరరెడ్డి, మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఎపిఓ మద్దిలేటి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంఈఓ కార్యాలయంలో జెడ్పీటిసి పులా్యల దివ్య జాతీయ పతాకం ఎగురవేశారు. ఎంఈఓలు పి.సుభాన్, యం.మురళీమోహన్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీలా్దర్ యం.శివరాముడు జాతీయపతాకం ఎగురవేశారు. ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐ సుబ్బారావు జాతీయ పతాకం ఎగురవేశారు. పగిడ్యాల గ్రామ సచివాలయం -1 గ్రామాభివృద్ధి అధికారి ఫ్రాన్సిస్ ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ జాతీయ పతాకం ఎగురవేశారు. సచివాలయం -2లో గ్రామాభివృద్ధి అధికారి ఫ్రాన్సిస్ జాతీయ జెండాను ఎగురవేశారు. వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నిర్మల, ఏపిఎం కళావతి జాతీయ పతాకం ఎగురవేశారు. కస్తూర్బా విద్యాలయంలో ప్రిన్సిపాల్ ఉష జాతీయ పతాకం ఎగురవేశారు. స్థానిక జెడ్పీపాఠశాలలో హెచ్ఎం మధుసూధనరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య జాతీయ జెండాను ఎగురవేశారు. మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ దామోదరరెడ్డి, మాజీ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి, మాజీ విద్యాకమిటీ చైర్మెన్ పల్లె సత్యనారాయణరెడ్డి, భూషిరెడ్డి, గ్రామపెద్దలు రాయపు వెంకట్రామిరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, భాస్కరెడ్డి పాల్గొన్నారు. పాఠశాలలో 10వ తరగతిలో 576మార్కులు సాధించి స్కూల్ టాఫర్‌గా నిలిచి ఇడుపులపాలయలోట్రిబుల్‌ఐటి సీట్‌సాధించిన డి.యశ్వంత్‌కుమార్‌కు మంత్రి ఎన్‌యండి ఫరూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి అందజేసిన ప్రశంసాపత్రం, పతకం ఎంఈఓ పి.సుభాన్ చేతులమీదుగా హెచ్ఎం మధుసూధనరావు అందచేయడంతో పాటు దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు హెచ్ఎం మధుసూధనరావు మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, గ్రామపెద్దల చేతులమీదుగా బహుమతులను అందజేశారు. మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సలీంభాష ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేరెన్స్‌కమిటీ చైర్మెన్ నరిసింహులు జాతీయ జెండా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో చైర్మెన్ దామోదరెడ్డి, రాష్ట్ర మాజీ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి పాల్గొన్నారు. ఎపి సాంఘీక సంక్షేమబాలుర వసతి గృహంలో హెచ్‌డబూ్ల్యఓ తిరుపాలు, ప్రాథమిక అరోగ్యకేంద్రంలో హోమియోపతి వైద్యాధికారి డాక్టర్ చందన జాతీయపతాకం ఎగురవేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బందిపాల్గొన్నారు.

## ప్రతిభకనబరిచిన చైతన్యకు ప్రొత్సాహక బహుమతి

**-ఎస్ఐ తిరుపాలు**

**పాములపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



గత సంవత్సరం పదవతరగతిలో ఎసీ్స బాలికల వసతి గృహం నందు 10వ తరగతి చదివిన మాదవరం చైతన్య ఉత్తమ ప్రతిభ చూపి 555 మార్కులు సాధించడంతో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాములపాడు ఎస్ఐ తిరుపాలు ప్రొత్సహక బహుమతిగా రూ.10 వేలు అందజేశారు. ఈబహుమతిని బాలికల వసతి గృహం హెచ్‌డబ్ల్యుఓ అనిత సమక్షంలో విద్యార్థినికి ఎస్ఐ బహుమతి అందజేశారు. ఎస్ఐ తిరుపాలు మాట్లాడుతూ భారతదేశం టెక్నాలజిలో ప్రపంచ దేశాలతో పోటీపడి అభివృద్ధి దిశగా వెళ్తుందని అందుకు విద్యార్థులు, యువత కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరు విద్యలో రాణించినట్లయితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఎందరో త్యాగమూర్తుల ఫలాన్ని మనం అనుభవిస్తున్నామని వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులకు నావంతు ప్రొత్సహం ఎల్లవేళల ఉంటుందన్నారు. ఈసంవత్సరం కూడ బాలికల వసతిగృహంలో చదువుతున్న విదార్యర్థినిలకు 550కిపైగా మార్కులు తెచ్చుకున్న వారందరికి ప్రొత్సహక బహుమతి అందజేస్తానని తెలిపారు. లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అకాంక్షించారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నందవరం, ఆగష్టు 15, ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సంబరాలు ఉత్సాహంగా జరుగుతుండగా నందవరం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా అవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుండే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజలు దేశభక్తి గీతాలతో వాతావరణాన్ని భక్తిమయం చేశారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వహాబ్ జాతీయ పతకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని గుర్తుచేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడివో పుల్లయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిమ్మారెడ్డి, స్థానిక సొసైటి కార్యాలయంలో చైర్మన్ డి గోపాల్ త్రివర్ణపతాకాన్ని అవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. దేశభక్తి గీతాలు ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణాలు సందడిగా మారాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులకు స్వాతం త్ర్య పోరాట త్యాగాలను వివరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరలో తీపి పంపిణి చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ భారత్ మాతకు జై అంటూ నినాదాలతో నందవరం మండలం మారుమోగింది.

## శ్రీశైలం నిరుపేద విధ్యార్థులకు ప్రొత్సాహక భహుమతి...!

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు15,ప్రభాతవార్త :**



నిరుపేద కుటుంబాల్లో చదువులమ్మ వికసించింది. తల్లి,తండ్రులు పేదరికంలో ఉన్నప్పటికి తమ పిల్లలను విధ్యావంతులను చేయాలనే సంకల్పం ఉండడంతో ప్రభుత్వంచే నడుపుతున్న పాఠశాలకు పంపడంతో పదవ తరగతి విధ్యలో ఉత్తమ ప్రతిభను కనబరచారు.గత ఏడాది శ్రీశైలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివి ఉత్తమ ప్రతిభను కనబరిచిన అర్చన అనే విధ్యార్ధిని ప్రోత్సాహిస్తూ సినిమా హిరో గోపిచంద్ ఒక లక్ష రూపాయలను మొదటి భహుమతిగా 80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా పాఠశాలలో విధ్యార్ధికి కూటమి నాయకులు శ్రీనివాసరెడ్డి,చదువుల శ్రీను,మాయలూరి వేంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేసారు.అదే విధంగా రెండవ భహుమతి అంజలిసాయికి దాత సుధీర్‌కుమార్ చౌదరి(విజయవాడ)వారు యబై వేల రూపాయలను,మూడవ భహుమతి సృతికి దాత రాయపాటి రఘుబాబు మూపై వేల రూపాలయల భహుమతిని అందజేసారు.ఈ విధ్యార్ధులు కనబరచిన ఉత్తమ ప్రతిభను శ్రీశైలం దేవస్థానంలో ఉధ్యోగి అయిన యల్లాశేఖర్‌రెడ్డి దాతల దృష్టికి తీసుకుపోవడంతో స్పదించిన దాతలు సహకారం అందించడం జరిగింది.ముగ్గురు విధ్యార్ధులకు ప్రోత్సాహక భహుమతులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వన్‌ఖాన్ సమక్షంలో అందజేయడం జరిగింది.తదుపరి పాఠశాలలోని విద్యార్దులకు మిఠాయిలను పంచిపెట్టారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హాలహర్వి, ఆగస్టు 15, ప్రభాతవార్త;**



మండలంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఓంకారేశ్వరప్రసాద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వరలక్ష్మీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఈశ్వరరావు, చింతకుంట సొసైటీ చైర్మన్ ప్రకాష్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, హాలహర్వి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి కిరణ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం హుసేన్, ఆయా గ్రామాల పాఠశాలల్లో హెచ్ఎంలు జెండాను ఎగుర వేశారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని వారు తెలిపారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**కోడుమూరు,ఆగష్టు 15, ప్రభాతవార్త :**



కోడుమూరు మండలంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు అన్ని వాణిజ్య బ్యాంకులల్లో జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. పంద్రాగష్టు వేడుకల సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలల్లో గెలుపిందిన వారికి ప్రొత్సాహక బహుమతులు అందజేశారు. స్థానిక నీటి పారుదల శాఖ కార్యాలయంలో డి.ఇ సుబ్బరాయుడు,యూత్ రిక్రియేషన్ కార్యాల యంలో రిటైర్డు ఎన్జీవో ఉద్యోగుల సంఘం నాయకుకులు శ్రీరాముల గౌడ్ జాతీయ పతాకాలను ఎగుర వేశారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం,స్థానిక మార్కెట్ యార్డు స్థలంలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలల్లో టీడీపీ నాయకులు అనుగొండ రామక్రిష్ణారెడ్డి,గంగాధర్ నాయుడు, ఎంపిటీసీ సభ్యులు రవి,భాస్కర్,ఇంతియాజ్,నీహార్,మార్కెట్ యార్డు చైర్మన్ సుగుణమ్మ,ఉపాధ్యక్షులు ఎల్లప్పనాయుడు,డైరెక్టర్లు శంకర్‌రెడ్డి,భాగ్యమ్మ,గపి,పద్మావతి, పుట్టపాశం బాబు,చిన్న ఎల్లప్ప,చిరంజీవి,పార్వతి,ఉమాదేవి,అఖిల శ్రీనివాసులు,చరణ్ కుమార్, బడేసాగౌడ్, మార్కెట్ యార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహానీయుల త్యాగఫలమే స్వాతంత్ర్య దినోత్సవం

**పాములపాడు, ఆగష్టు 15, ప్రభాతవార్త:**



ఎందరో మహానీయుల త్యాగఫలమే నేడు మనం స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని పాములపాడు ఎస్ఐ తిరుపాలు, తహశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీపీ సరోజీ వర్జినీయా, ఎంపీడివో సులోచనలు అన్నారు. పాములపాడులోని పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడివో కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన మహానీయులకు జోహర్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు ఎలాంటి స్వార్థం లేకుండా భావితరాల భవిష్యత్తు కోసం ప్రాణాలను సైతం అర్పించి స్వాతంత్ర్యాన్ని సాధించి భారతదేశానికి బంగారు బాటలు వేసి అమరులయ్యారన్నారు. వారి త్యాగఫలితమే నేడు స్వేచ్చాగా రాజ్యాంగ హక్కులతో జీవిస్తున్నామని ప్రతిఒక్కరు తమ తమ విధుల్లో కర్తవ్యాల్లో దేశాభివృద్ధికి సేవాభావంతో భాగస్వాములు కావాలని కోరారు.

## రెప రెపలాడిన త్రివర్ణ పతాకం

**కొత్తపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకం రెప రెపలాడింది. శనివారం మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడివో కార్యాలయంలో ఎంపీడివో మేరి, ఎంపీపీ కుసుమలత, జడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, పోలీస్టేషన్ నందు ఎస్ఐ జయశేఖర్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం పుల్లయ్య, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి మహమ్మద్ బేగ్, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా వీబీజీ రాంజీ పనుల వద్ద కూలీలతో కలిసి ఏపీవో విమలమ్మ, కస్తూరిబా గాంధీ బాలికల



పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణాబాయి, ఎమ్మార్సీ భవనం నందు ఎంఈవో నాగరాజు, మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో అమిరున్నీసా బేగం, సరస్వతి విద్యామందిర్ నందు కరస్పాండెంట్ మల్లయ్య, రాజరాజేశ్వరీ హైస్కూల్ నందు ప్రిన్సిపాల్ వాసుదేవరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు వెంకటరమణలు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టపడి గాకుండా ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్..

**- ఎల్ఎల్‌సీ డిస్ట్రిబ్యూటరీ కమిషన్ చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్**

**హొళగుంద, ఆగస్టు 15, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన హొళగుంద జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడిగాకుండా ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎల్ఎల్‌సీ డిస్ట్రిబ్యూటరీ కమిషన్ చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్, ఆయన సతీమణి మిక్కిలినేని సునీత అన్నారు. ఈ సందర్భంగా శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హొళగుంద జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆయన ప్రోత్సాహక నగదును అందించారు. ఇందులో ప్రథమ స్థానంలో ఎస్ఎండీ సైక్లిన్‌కు రూ.50 వేలు, రెండో స్థానంలో గంగాధర్‌కు రూ.30 వేలు, తృతీయ స్థానంలో తరుణ్, చైత్రలకు రూ.20 వేలు రూ.20 వేలు చొప్పున చెక్కులను అందించారు. అలాగే ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో చదువుతున్న చాపాల ముస్కిన్‌కు రూ.50 వేలు, షేక్‌ఉనేజాకు రూ.30 వేలు, శిరీషకు రూ.20 వేలు చొప్పున అందించారు. ఎస్ఎంసీ చైర్మన్ ద్వారకా నాథ్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వెన్నల జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్, ఇన్‌చార్జి ఎంఈఓ-2 కబీర్‌సాబ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రవీణ, అధ్యాపకులు చెన్నబసప్ప, మల్లికార్జున, రమేష్, ఈరన్న, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నూర్జహాన్, ఎంపీడీఓ సయ్యద్ ఉమర్, తనయుడు ఈషా, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓఆర్‌డీ చక్రవర్తి, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో మువ్వెన్నల జెండాను ఎగుర వేశారు. అలాగే మండలకేంద్రమైన హొళగుందలోని బాపూజీ ఇంగ్లీష్ మీడియం పాఠశలలో కరస్పాండెంట్ లక్ష్మన్న, ఎహెచ్ఎం చంద్రావతి, నేతాజీ పాఠశాలలో కరస్పాండెంట్ గోపీనాథ్, హెచ్ఎం మల్లికార్జునలు, హెబ్బటం పిరమిడ్ పాఠశాలలో హెచ్ఎం పాండు, సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిదానందల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మన్ టిప్పుసుల్తాన్, డీఈ షఫీవుల్లా, ఏఈ ఈశ్వర్, అబ్దుల్‌సుభాన్, మెహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా80వ స్వాతంత్రము వేడుకలు, గ్రామాల్లో గ్రామసభలు

**కోవెలకుంట్ల, అగస్టు 15,ప్రభాతవార్త :**



కోవెలకుంట్ల మండలంలోని 80వ స్వాతంత్ర దినత్సోవ వేడుకలు ప్రభుత్వ ప్రవేటు సంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగ మేజరు పంచాయితీ అయిన కోవెలకుంట్లలో ప్రత్యేక అదికారి పవన్‌కుమారరెడ్డి జెండాను అవిష్కరించారు. అనంతరము ఈఓ ప్రకాశ్‌నాయుడు గ్రామ సభ ఏర్పాటు చేశారు. అలాగే సర్కిల్ కార్యాలయంలో సిఐ హనుమంతు నాయక్, స్టేషన్‌లో యస్ఐ మల్లికార్జునరెడ్డి రెవెన్యు కార్యాలయంలో తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి రిజిష్టకార్యాలయంలో శివకుమారు, వ్యవసాయశాఖలో ఎఓ సుదాకరరెడ్డి, కోర్టులో జర్జి, అసుపత్రిలో డాక్టరు చంద్రశేఖరెడ్డి, రీడింగులో రూంలో అద్యక్షుడు బివిప్రసాదరెడ్డి,ప్రభుత్వం హైస్కూలు ప్రదానోపాద్యాయుడు వికాప్‌లో కరస్పాడెంట్ వినోద్‌కుమారు, సప్తగిరిలో నాగేశ్వరరెడ్డి చిదానందలో గురుస్వామి, అదర్శలో శ్రీనివాసయాదవ్, శ్రీనివాసస్కూల్లో రాంభూపాల్‌రెడ్డి యస్అర్ కాలేజిలో శివ శింఖరరెడ్డి, ప్రగతి పబ్లిక్ స్కూల్లో కరస్పాడెంట్ యస్ఎ గఫూరు,మండల పరిసత్ కార్యాలయంలో యంపిడిఓ, వెలుగుకార్యాలయంలో ఎపియం చంద్రశేఖరు,ఉపాదిలో ఎపిఓ శ్రీకళ, విద్యుత్‌కార్యాయంలోఎఈ రాంమోహన్ ,ఎక్సైజ్ కార్యాలయంలోసిఐ వేణుగోపాల్‌రెడ్డి, జెండాను అవిస్కరించారు.

## దళితులకు దరిచేరని స్వాతంత్ర్య ఫలాలు

**-కేవీపీఎస్**

**కొత్తపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్య వచ్చి 80 సంవత్సరాలు అవుతున్నా స్వాతంత్ర్య ఫలాలు నేటికి దళితుల దరిచేరడం లేదని వాటిని సాధించేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని కేవీపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి యేసురత్నం, జిల్లా నాయకులు ఎన్ సంపత్,



పాతకోట భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు పిలుపునిచ్చారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని సింగరాజుపల్లి, నందికుంట, గ్రామాల్లోని దళిత కాలనీల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానీయులు త్యాగాలు చేసిన ఫలితంగా 1947 ఆగష్టు 15 దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని ప్రజలందరికి స్వేచ్చా, సమానత్వం, సామాజిక న్యాయం, ఉపాధి అవకాశాలు సమానంగా ఉండాలని భారత రాజ్యాంగాన్ని అమోదించుకున్నాం. క్రైస్తవుల అనే పేరుతో దళితుల రిజర్వేషన్లు ధ్వంసం చేస్తు సామాజిక న్యాయానికి పాలకులు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. అందుకే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సామాజిక శంఖారావం పేరుతో స్వాతంత్ర్య ఫలాలు సాధన కోసం సామాజిక న్యాయం కోసం చేసే పోరాటంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఉత్తమం ఎక్సైజ్ యస్ఐకి ప్రసంశా పత్రము

**కోవెలకుంట్ల, అగస్టు, 15,ప్రభాతవార్త :**



ఎక్సైజ్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన యస్ఐ సందీప్ యాదవ్‌కు రాష్ట్రం న్యాయ ,ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ, మంత్రి యన్‌యండి ఫరూక్ జిల్లా కలెక్టరు రాజకుమారిలు ప్రసంశా పత్రిన్ని అందించారు. 80వ స్వాతంత్రు దినోత్సవము బాగంగా నంద్యాలలో జరిగిన వేడుకల్లో యస్ఐ సందీప్‌యాదవ్ మంత్రి, కలెక్టరు ప్రసంశా పత్రిన్ని అందించి అబినందించారు.

## ఈఓపీఆర్‌డీకి ఉత్తమ అవార్డు

**హాలహర్వి, ఆగస్టు 15, ప్రభాతవార్త;** హాలహర్వి మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్‌డీగా పనిచేస్తున్న రామాంజనేయులు శనివారం మంత్రి టీజీ భరత్ చేతులమీదుగా ఉత్తమ ఈఓపీఆర్‌డీగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వరలక్ష్మి మాట్లాడుతూ ఈఓపీఆర్‌డీ రామాంజనేయులు గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం పాటించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేసే



ఈఓపీఆర్‌డీ రామాంజనేయులకు ఉత్తమ అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈఓపీఆర్‌డీ రామాంజనేయులకు ఉత్తమ అవార్డు రావడంతో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## మడివాల మాచిదేవుని గుడికి రూ.లక్ష విరాళం

**హొళగుంద, ఆగస్టు 15, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన హొళగుందలోని శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయం ముందు రజక కుల దైవం శ్రీశ్రీశ్రీ మడివాల మాచిదేవుని గుడి దాదాపుగా 10 సంవత్సరాల నిర్మాణంలో ఆగి ఉన్న ఆలయ నిర్మాణాన్ని గుడికి సేవాభావంతో ఎల్ఎల్‌సీ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్ రావు స్పందించి విరాళం అందించారు. ఈ మేరకు శనివారం రజకుల ఆరాధ్యదైవమైన మడివాల మాచిదేవుని ఆలయానికి కావాల్సిన రూ.లక్ష విలువ గల గ్రానైట్స్‌ని హొళగుంద గ్రామ రజక సంఘం పెద్దలకు డబ్బులను అందించారు. ఈ సందర్భంగా ఎల్ఎల్‌సీ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్‌రావు మాట్లాడుతూ రజకులు అంతా ఐక్యంగా ఉండాలని, వారి అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుకుంద నాగరాజు, డ్రైవర్ శేఖన్న, ఎంపీటీసీ శివన్న, కరెంట్ మల్లి, మంగయ్య, కరెంట్ మల్లికార్జున, కరెంట్ లక్ష్మన్న, క్లబ్ ఈరన్న, నాగేంద్ర, రాజా, చిన్న ఈరన్న, మల్లికార్జున, నాగప్ప, ముద్దటమాగి ఈరన్న, బీజేపీ ఉలిగన్న, ప్రెస్ యల్లప్ప, నాగరాజు, సున్నం వీరేష్, నాగప్ప, ఎలక్ట్రిషియన్ మల్లి, శ్రీను, హనుమేష్, వీరేష్, రజక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ఉత్తమ ప్రతిభ

**కోవెలకుంట్ల, అగస్టు 15,ప్రభాతవార్త :**



శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతిభ కనబరచిన సర్కిల్ ఇన్స్పెక్టరు హనుమంతు నాయక్‌కు యస్‌పి సునీల్ షేరాన్ మెడల్స్‌ను బహుకరించారు.80వ స్వాతంత్ర దినోత్సవమును పురస్కరించుకుని నంద్యాల డిగ్రీ కాలేజిలో వేడుకలు నిర్వహించారు. ఇందులో అయా శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి రాష్ట్ర న్యాయముస్లీం మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ చేతుల మీదుగా ప్రసంశాపత్రాలు, మెడల్స్‌ను అవార్డులను అందించారు.అందులో బాగంగా కోవెలకుంట్ల సిఐ హనుమంతు నాయక్‌కు మంత్రి చేతుల మీదు యస్‌పి మెడల్స్‌ను బహుకరించారు. కోవెలకుంట్ల అంటే ప్యాక్షన్ ఇతర నేరాలకు నిలయం అలాంటి గడ్డలో శాంతి భద్రతలను పరిరక్షించడములో సిఐ హనుమంతు నాయక్ ప్రతిభ కనబరచారు. అందుకు ప్రతిపలంగా యస్‌పిసునీల్ షేరాన్ సిఐకి మెడల్స్‌ను ఇచ్చి సత్కరించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్

**- పూర్వ విద్యార్థి ఆర్గానిక్ చైర్మన్ బాపురం గోవర్ధన్**

**హాలహర్వి, ఆగస్టు 15, ప్రభాతవార్త;** విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని పూర్వ విద్యార్థి ఆర్గానిక్ చైర్మన్ బాపురం గోవర్ధన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం మండలకేంద్రమైన హాలహర్విలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు చెక్కులు అందజేశారు. 553 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన ప్రవీణ్‌కుమార్‌కు మొదటి బహుమతి కింద రూ.15 వేలు, అలాగే 552 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచిన భరత్‌కుమార్‌కు రూ.10 వేలు, 551 మార్కులు సాధించి మండలంలో మూడో స్థానంలో నిలిచిన గణేష్‌కు రూ.5 వేలు విద్యార్థులకు ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాలలో తిరిగి వెళ్లి అక్కడ పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తనవంతు ప్రోత్సాహకం అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రోత్సాహకం ఇవ్వడం అనుభూతి మరువలేనిదన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం, విద్యాభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుసేని, పరమేశప్ప, పూర్వ విద్యార్థులు రామ్‌రాజు, పార్థన్న తదితరులు పాల్గొన్నారు.



## కనకశ్రీ యూత్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు



**హొళగుంద, ఆగస్టు 15, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హొళగుందలో శనివారం కనకశ్రీ యూత్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు సంగోలి రాయన్న జయంతి సందర్భంగా సంగోలి రాయన్న చిత్రపటానికి కనకశ్రీ యూత్ నాయకులు ఎస్.కె.గిరి, పంప, గాదిలింగలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్.కె.గిరి మాట్లాడుతూ సంగోలి రాయన్న స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసి బ్రిటీష్ వాళ్లను చంపి కిత్తూరు చెన్నమ్మ దగ్గర ఉండి మన్ననలు పొంది స్వాతంత్ర్య దినోత్సవం సంగోలి రాయన్న పుట్టినతేదీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఆయన చనిపోయిన రోజు రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాగప్ప, పంప, మల్లి, గోపాల్, మల్లికార్జున, బసవరాజు పాల్గొన్నారు.

## ఉత్త సేవలకు అవార్డు ప్రదానం

**కోవెలకుంట్ల, అగస్టు 15,ప్రభాతవార్త :** సహకార సంఘంలో ఉత్తమ సేవలు కనబరచినసిఈఓ అబ్దుల్ కలాంకు డిస్టిక్ కోఅపరేటువ్ ఆఫీసరు అవార్డును అందించారు. 80వ స్వాతంత్ర దినత్సోవమును పురస్కరించుకుని నంద్యాలలో జరిగిన వేడుకల్లో కోవెలకుంట్లసఎహకార సొసైటీ సిఈఓ అబ్దుల్‌కలాంకు అవార్డును అందించారు.



## సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

**చాగలమర్రి ఆగస్టు 15 ప్రభాత వార్త:**



గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి,ఎంపీడీఓ తాహీర్ హుసేన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలు గాని,అభివృద్ధికి సంబంధించి తమకు తెలియజేస్తే వాటి కోసం కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మాంసమాభివృద్ధి సంస్థ డైరెక్టర్ అజీం, పంచాయతీ కార్యదర్శి శబియా, టిడిపి నాయకులు రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్‌భాష, కొలిమి హుసేన్ వల్లి,షరీఫ్,మోళాలి,హనీఫ్,గ్రామ పంచాయతీ, సిబ్బంది పాల్గొన్నారు.

04 page 16_04 page 16.qxd 15-08-2026 PM 11:23 Page 1



# లోకాయుక్తలో.. ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**: జాతీయ జెండాను ఆవిష్కరించిన ఉప లోకాయుక్త పి. రజిని**

**కర్నూలు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలులోని లోకాయుక్త కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ సమైక్యత, దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించేలా అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.కార్యక్రమానికి హాజరైన ఉప లోకాయుక్త శ్రీమతి రజినీ తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం గావించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు.జాతీయ పతాకావిష్కరణ అనంతరం



పోలీసు సిబ్బంది, విద్యార్థులు నిర్వహించిన గౌరవ వందనాన్ని ఉప లోకాయుక్త స్వీకరించారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లోకాయుక్త కార్యాలయ సిబ్బంది, నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విన్నర్స్, రన్నర్స్‌కు బహుమతులు, అందజేశారు. క్రీడా స్ఫూర్తి, ఆరోగ్యకరమైన పోటీ తత్వం, సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంపొందించేలా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ దేశ అభివృద్ధి, ప్రజాసేవ, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పి. వెంకటరామరెడ్డి, రిజిస్ట్రార్ టి. వెంకటేశ్వరరెడ్డి, లోకాయుక్త కార్యాలయ అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో.. ఉత్తమ ప్రజాసేవకు..

**: డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్‌కు ఉత్తమ పురస్కారం.**

**: రాష్ట్ర న్యాయశాఖ మంత్రి జిల్లా ఎస్పీ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు**

**ఆత్మకూరు,ఆగష్టు 15 ప్రభాతవార్త :**

దేశంలో పండగల జరుపుకునే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖలో ప్రజలకు అందించిన ఉత్తమ సేవా అధికారులకు జిల్లా కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సేవకు విశేష కృషి చేసిన ఆత్మకూరు డిఎస్పీ ఆర్. రామాంజి నాయక్ "ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన వేదికపై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ చేతుల మీదుగా ఆయన ఈ ఉత్తమ



ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు అనంతరం డిఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ "డివిజన్ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. తెలుపుతూ ప్రజలకు మేము అందించిన పోలీస్ సేవలను గుర్తించి, రాష్ట్ర మంత్రివర్యులు మరియు జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రం అందుకోవటం ఎంతో అభినంద దాయకమని కొనియాడారు ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. భవిష్యత్తు లోనూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, శాంతిభద్రతల పరిరక్షణలో మెరుగైన సేవలు అందిస్తాం" అని పేర్కొన్నారు. రాబోయే భావితరాలను పోలీస్ శాఖలో ప్రజలకు ఎన్నో సేవలు అందించి మంచి అధికారిగా గుర్తింపు రావాలన్నదే తమ ఆశయమని తెలియజేశారు డిఎస్పి కి ఉత్తమ పురస్కారం అవార్డు రావడంతో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో పలువురు పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అభిమానులు, శ్రేయోభిలాషులు డిఎస్పీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు నాకు అవార్డు అందించిన జిల్లా అధికారులకు రాష్ట్ర మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ తరఫున డీఎస్పీ రామాంజి నాయక్ తెలియజేశారు

## స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి చాటాలి



**కర్నూలు అర్బన్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**

ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందని డీసీసీ అధ్యక్షులు, క్రాంతి నాయుడు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటంలో కీలక మలుపుగా నిలిచిందని, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ తదితర నేతల పోరాట స్ఫూర్తితో దేశానికి స్వాతంత్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ కార్యాలయం దగ్గర జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతంతో వందనం సమర్పించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర బాబు, సయ్యద్ ఖాద్రి పాషా, ఏ. సూర్యనారాయణ, అనంతరత్నం మాదిగ, బి. బతుకన్న, షేక్ ఖాజా హుస్సేన్, ఏ. సూర్యప్రకాష్ రెడ్డి, ఏ. ప్రదీప్ రాయల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభకు ఫలితమే ఇండియన్ పోలీస్

**: మెడల్ అందుకున్న డోన్ డిఎస్పి పి శ్రీనివాస్**



**డోన్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**

నా యొక్క వీధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసినందుకు అందుకు ప్రతిభ ఫలితమే ఈ గౌరవం దక్కిందని మరింత బాధ్యత పెంచిందని డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ అన్నారు శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పోలీస్ మెడల్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మెడల్ ను అందుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించినందుకు ప్రతిభకు తగ్గ జాతీయ పోలీస్ మెడల్ రావడం పట్ల డోన్ నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు అభినందనలు తెలుపుతున్నారు ప్రతి ఉద్యోగస్తులు తమ తమ విధుల పట్ల ప్రతిభ ఘనపరిచి గౌరవం పొందాలని కోరారు

## అమీలియో హాస్పిటల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 15 ప్రభాతవార్త**

కర్నూలు అమీలియో హాస్పిటల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ ఎండీ డా. లక్ష్మీ ప్రసాద్ చాపె జాతీయ జెండాను ఆవిష్కరించగా, వైద్యులు, సిబ్బంది పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా డా. లక్ష్మీ ప్రసాద్ చాపె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. షుగర్, థైరాయిడ్, గుండె సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల కోసం ప్రత్యేక ఆరోగ్య పరీక్షలను తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రత్యేక ఆరోగ్య పరీక్షల ఆఫర్లు: షుగర్ టెస్ట్ రూ.1, హెచ్‌బీఏ1సీ ప్రొఫైల్ రూ.99, థైరాయిడ్ ప్రొఫైల్ రూ.99, లిపిడ్ ప్రొఫైల్ రూ.99కు అందిస్తున్నట్లు చెప్పారు. కార్డియాక్ స్పెషల్ ప్యాకేజ్, దయాబెటిక్ స్పెషల్ ప్యాకేజ్‌లను రూ.1,947కే అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రత్యేక ఆఫర్లు ఆగస్టు 15, 16 తేదీల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక

**డోన్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**

డోన్ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో శనివారం డోన్ మండల పరిధిలోని తిరునాంపల్లి గిరి ప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కొట్రాయి తిరునాంపల్లి కొత్త బురుజు నక్క వాగు పల్లి రాములు చెందిన కుటుంబాలు వైసిపి నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో ఎమ్మెల్యే స్వగృహం నందు టిడిపిలో చేరారు టిడిపి చేరిన వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఐకమత్యంతో అభివృద్ధికి తోడ్పడండి అని అభివృద్ధి సహకరిస్తానని వారికి ఆమె చారు



# పేదలకు తక్కువ ధరకే.. నాణ్యమైన సన్న బియ్యం

**: సన్న బియ్యం స్టోర్‌ను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**

**: రేషన్ కార్డుదారులంతా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి**



**బనగానపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మార్కెట్ ఇంటర్వెన్షన్స్ పథకం (ఎంఐపీ)లో భాగంగా బనగానపల్లెలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. బనగానపల్లె పట్టణంలోని భానుముక్కలలో మంగళ మంగళవారం పేట సమీపంలోని శ్రీ బాలాజీ మోడరన్ రైస్ మిల్‌లో ఏర్పాటు చేసిన సన్న బియ్యం స్టోర్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు స్వయంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ పథకం (ఎంఐపీ) కింద రేషన్ కార్డు లబ్ధిదారులకు తక్కువ ధరలకు నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మార్కెట్లో బియ్యం ధరలను స్థిరీకరించడంతో పాటు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు ప్రజలకు అందించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పేదలు సంతోషంగా సన్న బియ్యంతో భోజనం చేయాలన్నదే లక్ష్యం ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదలు సంతోషంగా సన్న బియ్యంతో భోజనం చేయాలనే ఉద్దేశంతో తక్కువ ధరకే నాణ్యమైన సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కిలో సూపర్‌ఫైన్ బియ్యం రూ.52కే, కిలో బీపీటీ బియ్యం రూ.50కే అందిస్తున్నామని తెలిపారు. ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ 10 కిలోల చొప్పున బియ్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. తక్కువ ధరకు నాణ్యమైన సన్న బియ్యం అందించేందుకు ముందుకు వచ్చిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులను మంత్రి అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి ప్రజలు బియ్యం ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడకుండా ధరల స్థిరీకరణ కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 132 రైతు బజార్లు, 500 రైస్ మిల్ అవుట్‌లెట్లలో పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా 132 రైతు బజార్లు, 500 గుర్తించిన రైస్ మిల్ అవుట్‌లెట్లలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నంద్యాల జిల్లాలో రెండు రైతు బజార్లు, మూడు రైస్ మిల్ అవుట్‌లెట్లలో సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. త్వరలో నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొండు నడిపి భూషన్న ఖాసిం బాబు, రైస్ మిల్ యజమానులు ఆకుల భాస్కర్, మనోజ్, శాంతనుడు, బచ్చు శరత్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కర్నూలు టీడీపీ కార్యాలయంలో ఘనంగా.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 15 ప్రభాతవార్త :**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆది కృష్ణమ్మతో పాటు పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. వారి స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి



ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా సేవా పతాకం అందుకున్న పత్తికొండ డిఎస్పి

**చిప్పగిరి,ఆగస్టు 15 ప్రభాతవార్త :**

రాష్ట్ర మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పతాకాన్ని పత్తికొండ డిఎస్పి బి.వెంకటరామయ్య అందుకున్నారు.శనివారం కర్నూల్ లో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందజేస్తున్న డి.ఎస్.పి వెంకటరామయ్య సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ ఉన్నతాధికారులు ఈ పతాకాన్ని అందజేశారు.ఇలా ఉత్తమ పురస్కార అవార్డులు డిఎస్పి వెంకటరామయ్య గతంలో పలుసార్లు అందుకున్నారు.డిఎస్పి వెంకట్రామయ్య డివిజన్లో



గ్రామాలలో ప్రశాంతత నెలకొనేందుకు తన వంతు కృషి చేస్తూ, ప్రజలలో అల్లర్లు,గొడవలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ముందుకెళ్తున్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తప్పు చేసిన వారికి దండన తప్పదని,విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారన్నది డిఎస్పి వెంకట్రామయ్యకు మొదట నుండి పోలీస్ శాఖలో మంచి పేరు ఉంది.ఈ సందర్భంగా డిఎస్పి వెంకటరామయ్య విలేకరులతో మాట్లాడుతూ ఈ ఉత్తమ సేవా పతక అవార్డు అందుకోవడం తనను మరింత బాధ్యత పెంచేలా ఉందన్నారు.

## పెన్షనర్స్ అసోసియేషన్ లో.. వేడుకలు

**80వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు**

**కర్నూలు, ఆగష్టు 15, ప్రభాతవార్త :**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సి క్యాంపు లో గల కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు సభ్యులతో కలిసి 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తొలుతగా వందేమాతరం గీతాన్ని ఆలపించి జండా వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.రాష్ట్ర స్థాయి...రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ మద్దిలేటి రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రసిడెంట్ కోట్ల లింగన్న, ఆర్ అండ్ బి రిటైర్డ్ రామయ్య,తదితరులు మాట్లాడుతూ ఈరోజు 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించుకున్నామన్నారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల పోరాటంతో బ్రిటిష్ వారిని ఎదిరించి మనం స్వతంత్రం పొందినామని, అలాంటి వారిని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు, రాష్ట్రము అభివృద్ధి దిశగా వెళ్లేందుకు అప్పుడే పంచవర్ష ప్రణాళికలను ఏర్పాటు చేశారు. అందువల్లనే మన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు దేశాన్ని అభివృద్ధి పదం వైపు తీసుకుని వెళుతున్నాయని అన్నారు, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పారిశ్రామికంగా, రవాణా పరంగా, వ్యవసాయ పరంగా, అభివృద్ధి పథంలో వెలుచున్నాము, శ్రీహరికోట నుంచి ఎన్నో ప్రయోగాలు నిర్వహించు కున్నాం. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటుంది అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాల ద్వారా ప్రజలను ఉన్నత స్థాయికి తీసుక వెళ్తున్నాయి అని అన్నారు.కెవిఆర్ కాలెజి రిటైర్డ్ లెక్చరర్ బి.ప్రకాష్ ప్రభుత్వము జాతీయగీతం గా ఎంపిక చేసిన వందేమాతరం గీతాన్ని సంపూర్ణంగా పాడి ప్రేక్షకులను



ఆకర్షింప చేశారు.గౌరవ సభ్యులు దేశభక్తి పాటలు పాడి, ఉపన్యాసించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారుడు వాసుదేవరెడ్డి, అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ టి శివారెడ్డి, ట్రెజరర్ ఎం.మాసుమన్న,జాయింట్ సెక్రెటరీ ఆర్.శివ కుమారయ్య,రిటైర్డ్ జైళ్ళ పర్యవేక్షణ అధికారి నాగేశ్వర రెడ్డి,రహదారులు మరియు భవనాల శాఖ రిటైర్డ్ ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనుమతులులేనిది శ్రీశైలంరిజర్వాయర్‌లో బోటు నడపరాదు

**: మూర్వకొండ ఘాట్‌వద్దవున్న బోట్‌నుసీజ్ చేసిన పోలీసులు**

**పగిడ్యాల, ఆగష్టు 15,ప్రభాతవార్త :**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం నెహ్రూనగర్ సమీపంలోఉన్నమూర్వ కొండ ఘాట్ నుండి శ్రీశైలం రిజర్వయర్‌లో బోటులో తెలంగాణ రాష్ట్రం మంచాలకట్టకు ప్రయాణికులను అనుమతిలేకుండా తరలించరాదనీ తహశీల్దార్ శివరాముడు హెచ్చరించారు. అనుమతిలేకుండా మూర్వకొండ ఘాట్ నుండి శ్రీశైలం రిజర్వాయర్‌లో తెలంగాణకు అక్కడి నుండి పగిడ్యాల మండలంలోని వివిధగ్రామాలకు వెళ్లే ప్రయాణికులను తరలించడంతో అధికారుల సమక్షంలో పోలీసులు



బోటును సీజ్‌చేసినట్లు శనివారం తెలిపారు. ఏపి-ఫోర్-కే-పిబి- 0087 శ్రీవసిష్ట 6గల బోట్‌లో పగిడ్యాల మండలం నెహ్రూనగర్ మూర్వకొండ ఘాట్ నుండి శ్రీశైలం రిజర్వాయర్‌లోతెలంగాణ ప్రాంతమైన ఆవలివద్దున ఉన్న మంచాలకట్టకు ప్రయాణికులను తరలించేందుకు ప్రభుత్వం నుండి ఏమైనా అనుమతులు ఉన్నాయా, బోట్ తిప్పేందుకు అనుమతి ఉందా ఎంతమందిని ప్రయాణికులను తరలించాల నీబోట్ నడుపుతున్న వారిని తహశీల్దార్ ప్రశ్నించారు. అయితే వారు సరైన సమాధానం ఇవ్వనందున బోట్‌ను వారి సమక్షంలో పోలీసులు సీజ్‌చేశారు. బోట్ నడిపేవారికి మీరు ప్రభుత్వం నుండి పూర్తిగా అనుమతులు తీసుకున్నపిదప బోట్‌ను ప్రయాణికులకు లైఫ్‌జాకెట్‌లతో వారి ఆధార్ కార్డులను జిరాక్స్‌కాపీలను తీసుకుని ప్రయాణికులను తరలించాలనీ తహశీల్దార్ శివరాముడు తెలిపారు.ఈ కార్య క్రమంలో డిప్యూటీ మధు,ఎఎస్ఐ సుబ్బారావు పాల్గొన్నారు.

## టీబీ డ్యాం నది, కాలువ దిగువ రైతులకు నీటిని విడుదల చేయాలి

**– మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, ఆగస్టు 15, ప్రభాతవార్త;**



తుంగభద్ర డ్యాం నది, దిగువ కాలువ పరిధిలో ఉన్న రైతులకు తాగు, సాగునీటిని అవసరమైన స్థాయిలో విడుదల చేసి ఆదుకోవాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బి.బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాంపురం గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2023లో వైఎస్సార్సీపీ హయాంలో టీబీ డ్యాంలో 84 టీఎంసీలు ఉన్నప్పుడు కూడా ఖరీఫ్ పంటలకు అవసరమైన స్థాయిలో నీరు అందించడం జరిగిందని, కానీ కూటమి ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు డ్యాంలో 89 టీఎంసీలు నీరు ఉన్నప్పటికీ రైతులకు నీరు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటికి నివేదిక ద్వారా నీటిని విడుదల చేయాలని కోరింది లేదన్నారు. ఇంత వరకు ఐఏబీ (ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్) సమావేశం నిర్వహించలేదు. దీనికితోడు ఈనెలాఖరులో శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు వారం రోజుల పాటు కౌతాళం మండలం ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానంలో శ్రావణమాసం ఉత్సవాలు కూడా జరుగుతున్నాయి. ప్రస్తుతం డ్యాం నుంచి వదిలిన నీరు ఏపీ సరిహద్దుకు కూడా చేరే అవకాశం లేదన్నారు. దీంతో మంత్రాలయం వద్ద భక్తుల స్నానాలకు కూడా నీరు లేకుండా పూర్తి స్థాయిలో ఎండిపోయింది. ఇప్పటికైనా అధికారులు, కూటమి ప్రభుత్వం సకాలంలో స్పందించి దిగువన రైతులకు కాలువ, నది ద్వారా నీటిని విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో నియోజకవర్గ రైతులతో కలిసి టీబీ డ్యాం వద్దకు చేరుకుని నిరసన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## మైపర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, ఆగష్టు 15, ప్రభాతవార్తః**



కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రాజ్‌కుమార్ జెండా అవిస్కరించి విద్యార్థులకు సా ్వతంత్ర్య దినోత ్సవం గురించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో ఎంఆర్సి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రకాష్, మైపర్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఎన్ భాస్కర్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## ఉత్తమ డాక్టర్‌గా అవార్డు అందుకున్న డా.స్రవంతి

**కర్నూలు విద్య, ఆగష్టు 15, ప్రభాతవార్తః**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రమైన కర్నూలు పోలీస్ వేల్ఫేర్ అసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డా.స్రవంతికి ఉత్తమ డాక్టర్‌గా అవార్డు దక్కింది. పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా డా.స్రంతికి ప్రశంస పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్ ఖమర్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంతి పాటిల్ తదితరులు ఉన్నారు. ఉత్తమ సేవా అవార్డు అందుకున్న డా.స్రవంతికి కుటుంబ సభ్యులు, తోటి డాక్టర్లు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు తనకు బాధ్యతను మరింత పెంచిందని అవార్డు గ్రహీత పేర్కొన్నారు.

## ఆళ్లగడ్డ పట్టణ సిఐ నాగరాజరావుకు ఉత్తమ ప్రశంస

**ఆళ్లగడ్డ, ఆగష్టు 15, ప్రభాతవార్తః**

ఆళ్లగడ్డ పట్టణ సర్కిల్ ఇన్‌సె ్పక్టర్ నాగరాజరావు ఉత్తమ సేవలకు శనివారం 80వ స్వాతంత్ర్య దినోత ్సవం నంద్యాల పరేడ్ గ్రౌండ్‌లో ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ చేతులమీదుగా ఈ ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్పీ శ్రీనివాసరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పలువురు ప్రముఖులు సిఐ నాగరాజరావుకు అభినందనలు తెలిపారు.

